ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 330 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 8 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## దక్షిణాది ప్రాతినిధ్యం
# తగ్గించే కుట్రలు

డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు
దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే
ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం
ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, మార్చి 7 (ప్రభాత ఉదయం): దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్ల డీలిమిటేషన్ పక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని

..మిగతా 2లో



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలపై
# కేసీఆర్ సమీక్ష

ఏప్రిల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం
పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం

హైదరాబాద్, మార్చి 7 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# అర్హులకు రేషన్‌కార్డులు ఇస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఖమ్మం, మార్చి 7 (ప్రభాత ఉదయం): అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా

..మిగతా 2లో



బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్
# పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలి

ఈటలను వేధించి ఎందుకు బయటకు పంపారు
బీసీలపై కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది : ఎంపీ రఘునందన్‌రావు

సిద్దిపేట, మార్చి 7 (ప్రభాత ఉదయం): రాజకీయ లబ్దికోసం బీసీలపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతున్నారు.. తప్ప బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని ఎంపీ రఘునందన్‌రావు

..మిగతా 2లో

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు
మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : మంత్రి సీతక్క



హైదరాబాద్, మార్చి 7 (ప్రభాత ఉదయం): మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు

..మిగతా 2లో

## ప్రభుత్వం ఆధ్వర్యంలో
# నేడు అఖిలపక్ష భేటీ

ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం
ముఖ్య అతిథిగా హాజరు కానున్న సిఎం రేవంత్
కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి

హైదరాబాద్, మార్చి 7 (ప్రభాత ఉదయం): పార్లమెంట్ మలివిడత సమావేశ్వాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

..మిగతా 2లో




# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

జనసేన తరఫున నాగబాబు నామినేషన్
నాగబాబు అభ్యర్థిత్వాన్ని సమర్థించిన లోకేశ్

అమరావతి, మార్చి 7 (ప్రభాత ఉదయం): ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. రిటర్నింగ్ అధికారిణి వనితా రాణికి నాగబాబు తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సహా ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ జనసేన పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా ఈ బాధ్యతను తీసుకొన్నారు. ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, ఆరణి శ్రీనివాసులు, లోకం నాగ మాధవి, పంచకర్ల రమేష్ బాబు, పత్సమట్ల ధర్మరాజు,

..మిగతా 3లో





## కూకట్ పల్లి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని వెంటనే ఏర్పాటు చేయాలి

### దామోదర రాజనర్సింహా ను కలిసి వినతి పత్రం అందించిన శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, మార్చి 7 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నీ వెంటనే ఏర్పాటు చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. వెంటన్టే స్పందించిన దామోదర్ రాజనర్సింహ త్వరలో కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆస్పత్రి ఏర్పాటు గురించి తొందర్లోనే ప్రజలకు మంచి శుభవార్త వింటారని హామీ ఇచ్చారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ప్రజలను ప్రజల ఇబ్బందులను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం అందుకే ప్రజలు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడ గొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారని అన్నారు. ఇదే విధంగా రాబోయే రోజుల్లో లోకల్ బాడీ ఎలక్షన్లో కూడా కచ్చితంగా అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని గంటాపదంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, మేకల మైకెల్, కోఆర్డినేటర్ తూము సంతోష్ కుమార్, దేవ సహాయం రవి, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, కేకేపి ఎస్సీ సెల్ బండిగ నరసింహ, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్పొరేటర్ రోజా దేవి రంగారావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, మార్చి 7 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజక వర్గం, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం రోజా దేవి రంగారావు జన్మదిన సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పోరేటర్ రోజా దేవి రంగారావు కి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు 100 సంవత్సరాలు జరుపుకోవాలని రోజా దేవిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్ర రావు, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, సూర్యనారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్పొరేటర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులకు రేషన్‌కార్డులు ఇస్తాం

మొదటి పేజీ తరువాయి...

తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

మొదటి పేజీ తరువాయి...

అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

# దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు




మొదటి పేజీ తరువాయి...

అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ధి జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫ్రాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

విమర్శించారు. కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌తో మాట్లాడి పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీకి ఇప్పించాలని కవితకు సవాల్ విసిరారు. బీసీలకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శలు చేశారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. శాసనసభలో పార్టీ ప్రతిపక్ష నాయకుడిని బీసీ నేతకు ఇవ్వండి. శాసన మండలిలో కూడా మరో బీసీ నేతకు ఇవ్వాలని ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన నాలుగు మంత్రి పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వరని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బీసీల్లో పెద్ద సామాజిక వర్గానికి చెందిన ఈటెలను మధ్యలోనే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు కావాలి.. మరి బీసీలకు పదవులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు ఫామ్‌హౌస్ చర్చలో కేసీఆర్‌తో తాను చెప్పిన విషయంపై కవిత మాట్లాడాలని సవాల్ విసిరారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అవకాశం వస్తే బీజేపీలో ఒక మహిళకు ఇచ్చామని గుర్తుచేశారు. మొదటి ఐదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేని ఒకే ఒక కేబినెట్ ఈ దేశంలో ఏదైనా ఉంటే అది కేసీఆర్ కేబినెట్ అని విమర్శించారు. బీజేపీని విమర్శించే ముందుగా బీఆర్ఎస్ చేసిన తప్పులు సరిదిద్దుకోవాలని చెప్పారు. బీజేపీ వైపు వేలెత్తి చూపించే బదులు ముందుగా బీఆర్ఎస్ నేతలు తప్పులు సరిదిద్దుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు హితవు పలికారు.




## ప్రతి ఒక్క మహిళకు హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### మహిళలు కృషి, పట్టుదల, ప్రతిభతో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చు
### శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం

కూకట్‌పల్లి, మార్చి 7 (ప్రభాత ఉదయం) అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో తమ ప్రతిభను నిరూపించాలని శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం అన్నారు. శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్, శ్రీరంగం గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, న్యాయవాది అయిన నేను, అద్భుతమైన మహిళలకు ఒక సందేశం తెలియజేయాలనుకుంటున్నాను. వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే. ప్రతి మహిళా ముందుకు వచ్చి, తన ప్రతిభను ప్రదర్శించి, తన అభిరుచులు, సిద్ధాంతాలు, నైపుణ్యాల్లో తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి. ఇది మీరు అభివృద్ధి చెందాల్సిన సమయం, అంతేకాదు మహిళలు ధైర్యంగా, బలంగా ఉండి ఒకరినొకరు ప్రోత్సహిస్తూ, మద్దతుగా నిలవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మన మందరం పరస్పరం ఉత్తేజాన్ని పొందుతూ, కలిసికట్టుగా ఎదగాలని మనసారా కోరుకుంటూ సమస్త మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

మొదటి పేజీ తరువాయి...

హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి' అని మంత్రి సీతక్క తెలిపారు.

## కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా స్పందించరా..?

### ఇంత మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదు : హరీశ్‌రావు



**హైదరాబాద్, మార్చి 7 (ప్రభాత ఉదయం):** కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తీసుకెళ్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లుండి చూడలేకపోతున్నారని, ఇలాంటి మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీల కృష్ణా నీళ్ల తరలింపు కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ద్వారా గోదావరి వరద జలాలనే తీసుకువెళ్తున్నాం, తెలంగాణకు నష్టం లేదు అని ఏపీ నీళ్ల మంత్రి అంటే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మౌనం వహించడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు. గోదావరి, కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను ఏపీ ఇష్టారాజ్యంగా తరలలించే కుట్రలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఉత్తం కుమార్ రెడ్డి సహా ఒక్క నాయకుడికి పట్టింపు లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. "బనకచర్ల తో తెలంగాణకు ఏమి నష్టం" అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా మాట్లాడి మూడు రోజులైనా ఒక్కరూ గట్టిగా స్పందించలేదు. తెలంగాణ నీటి ప్రయోజనాలు ఈ సర్కారుకు పట్టవా అక్రమంగా నీటిని తరలించుకు పోతుంటే మొద్దు నిద్రలో ఉంటారా..? చంద్రబాబును అడ్డుకునే ధైర్యం, కేంద్రాన్ని అడిగే దమ్ము కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు లేదా? చంద్రబాబుతో బీజేపీ, రేవంత్ దోస్తీ చేస్తూ తెలంగాణను మోసం చేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బాబు, రేవంత్, బీజేపీ మధ్య లోపాయికార ఒప్పందం ఏమిటి? బిఆర్ఎస్ పార్టీ గొంతెత్తినా మీకు చలనం కలగదా? కాంగ్రెస్, బిజెపి తీరు తెలంగాణ తాగు, సాగు నీటి రంగానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నది. తెలంగాణ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ పడుతున్న ఆరాటం మీకు ఎలాగూ అర్థం కాదు, కనీసం మీడియాలో వస్తున్న కథనాలను చూసైనా కదలండి. ఇప్పటికైనా ఏపీ ప్రభుత్వ జల దోపిడీని అడ్డుకోండి. కేంద్రాన్ని నిలదీయండి. రేవంత్ సహా బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వీడండి! అని హరీశ్‌రావు సూచించారు.

## నకిలీ పత్రాలు సృష్టించి రూ.426 కోట్లు విలువ చేసే
# 600 గజాల స్థలాన్ని కాజేసి విక్రయించిన వారు అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ చింతమనేని శ్రీనివాస్..



స్వాదీనం చేసుకున్న నగదు..


స్వాదీనం చేసుకున్న కార్లు

బుద్వేల్, మార్చి7(ప్రభాత ఉదయం) : నకిలీ పత్రాలు సృష్టించి రూ. 4.26 కోట్ల విలువ చేసే 600 గజాల స్థలాన్ని ఇతరులకు విక్రయించిన 15 మంది ముఠా లోని ఏడుగురిని రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.1.69 కోట్ల నగదు, రూ.40లక్షల విలువ చేసే పార్చునర్ కారు ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో లతో కలసి వివరాలను వెల్లడించారు. సోమాజిగూడ కు చెందిన వినీత చౌదరి 2005లో గండిపేట్ మండలం. బండ్లగూడ జాగీర్ పద్మశ్రీ హిల్స్ లో 600 గజాల స్థలాన్ని వి.సం జీవరెడ్డి అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేశారు. ఆమె చెన్నై లో ఉంటున్నారు. ఆ తర్వాత కెనడా వెళ్లారు. పద్మశ్రీ హిల్స్ లో నివాసం ఉండే గుండాడ నాగేశ్ కు మా స్థలం చూస్తుండండి అని వినీతార చౌదరి చెబుతుండేవారు. ఆ సలాన్ని కాజేయాలని ఆశ పుట్టిన గుండాడ నాగేశ్ బండ్లగూడ కు చెందిన జే ఇమ్మానుయేల్ అతని భార్య పుష్ప కుమారి లకు ఈ సంగతి చెప్పాడు. వినీతా చౌదరి చెన్నైలో ఉంటున్నారని, ఆమె పేరుతో పద్మశ్రీ హిల్స్ లో 600 గజాల స్థలం ఉందని, దాన్ని కాజేద్దామని కుట్ర పన్నారు. ఈ కుట్రలో ఇమ్మానుయేల్ కుమారులు రోహన్, అలేక్స్ లతో పాటు అలేక్స్ స్నేహితురాలు శ్రేయ కు కూడా భాగస్వామ్యం ఉంది. వారు ఆ స్థలానికి నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ పత్రాలకు సంబందించిన యజమానురాలు వినీత చౌదరి కాప్రా కు చెందిన దివాకర వర్మకు జీపీఏ చేసినట్లు పత్రాలు సృష్టించారు. అందుకు కెనడా నుంచి వినీత చౌదరి దివాకర వర్మకు పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చినట్లు పత్రాలు కూడా పంపించినట్లు తయారు చేశారు. స్థలానికి మూసాపేట్ లోని రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో వాల్యుయేషన్ సర్టిఫికేట్ తీసుకున్నారు. ఆ తర్వాత అట్టి స్థలాన్ని దివాకర వర్మ ఇమ్యానుయేల్ కుమారుడు ఆలెక్స్ స్నేహితురాలు శ్రేయ తల్లి అయిన నాగోల్ కు చెందిన సుభాషిణీ కి రూ. 63 లక్షలకు విక్రయించారు. ఇదంతా ఉత్తుత్తి రిజిస్ట్రేషన్ అని తెలిసింది. అలా పెజిస్ట్రేషన్ చేసుకున్న సుభాషిణీ సదరు స్థలాన్ని ధృవంతీర కన్ స్ట్రక్షన్ కు చెందిన శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డిలకు రూ. 4. 26 కోట్లకు విక్రయించారు. ఇదంతా జరిగాక విషయం తెలుసుకుని నగరానికి వచ్చిన వినీత చౌదరి తనకు జరిగిన మోసాన్ని రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో దర్యాప్తు చేపట్టి నకిలీ పత్రాలు సృష్టించి బండ్లగూడ పద్మశీహిల్స్ లో వినీత చౌదరి కి ఉన్న 600 గజాలను ఇతరులకు విక్రయించిన ఇమ్మానుయేల్. గుండాడ నాగేశ్లతో పాటు వారికి సహకరించిన నాంపల్లి దివాకర వర్మ. పల్పం సుభాషిణి, ఇమ్మానుయేల్ భార్య పుష్పకుమారి, సుబాషిణీ కి అన్న లాగా నటించిన చంద్రశేఖర్, డాక్యుమెంట్ రైటర్ అనిల్. బ్రోకర్ వలీ, ఇమ్మానుయేల్ కుమారులు రోహన్, ఆదేశ్ బ్రోకర్ శివరాజ్, ఇమ్మానుయేల్ కుమారులు రోహన్, అలెక్స్ ఆలెక్స్ స్నేహితురాలు శ్రేయ పై కేసులు నమోదు చేశారు. ఈ కేసులో రూ.1.69 కోట్లను స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

# మహిళలు వృత్తిపరంగా తమ ఉనికిని చాటుకోవడానికి కృషి చేయాలి



మహిళా దినోత్సవంలో పాల్గొన్న నార్మ్ ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, ఉద్యోగులు


మాట్లాడుతున్న డాక్టర్ అనూరాధ అగర్వాల్

బుద్వేల్, మార్చి7(ప్రభాత ఉదయం): మహిళలు వృత్తిపరంగా తమ ఉనికిని చాటుకోవడానికి తమను తాము వేగవంతం చేసుకోవాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డైరెక్టరేట్ ఆఫ్ నాలెడ్జ్ మేనేజ్మెంట్ ఇన్ అగ్రికల్చర్ (డీకేఎంఎ) ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ అనురాధ అగర్వాల్ అన్నారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో శు క్రవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో అమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) విభాగాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ కు చెందిన విద్యావేత్త, సామాజిక కార్యకర్త పి. పద్మావతి మహిళల స్వీయ సంరక్షణ, స్వీయ పురోగతిపై దృష్టి పెట్టాలని సూచించారు. మారిన సామాజిక పరిస్థితులలో భారతదేశంలో మహిళా అభివృద్ధికి చాలా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. నార్మ్ యాకింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ సి అగర్వాల్ మాట్లాడుతూ, మహిళా సాధికారత మాటలలో కాకుండ ఆచరణలో ఉం డాలని, కుటుంబ స్థాయిలోనే అమలు కావాలన్నారు. ఈ సందర్భంగా నార్మ్ ఆధ్వర్యంలో భారతదేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసెస్ అనే పుస్తకాన్ని విడుదల చేశారు. నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ స్వాగతం పలికారు. నార్మ్ మహిళా సంక్షేమ కమిటీ ఛైర్ పర్సన్ డాక్టర్ బి.నిర్మల, డాక్టర్ వి.రామసుబ్రమణియన్ తో పాటు నార్మ్ ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


కొలన్ రంగారెడ్డి

## కొలన్ దరంపాల్ రెడ్డికి
# పితృ వియోగం

బుద్వేల్,మార్చి7(ప్రభాత ఉదయం) : హైదర్ గూడ కు చెందిన కొలన్ ధరంపాల్ రెడ్డి తండ్రి కొలన్ రంగారెడ్డి శు క్రవారం అనారోగ్యంతో మరణించారు. ఆయన సమాధి కార్యక్రమాలు శనివారం జరుగనున్నాయి. కొలన్ రంగారెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ సుబాష్ రెడ్డి కి స్వయాన సోదరుడు. రంగా రెడ్డి అంత్యక్రియలు శనివారం ఉదయం 10 గంటలకు హైదర్ గూడ ను ఆనుకుని ఉన్న మూసీ స్మశానవాటికలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలి పారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి...

సుందరపు విజయ్ కుమార్, అరవ శ్రీధర్, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణలు సంతకాలు చేశారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా సంతకం చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక నామినేషన్లకు మార్చి 10 చివరి గడువు. ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించి.. మిగిలిన ఏ రోజైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ శాసనసభ భవనంలో నామినేషన్లను స్వీకరిస్తారు. మార్చి 11న ఉ దయం 11 గంటలకు నామినేషన్ల పరిశీలన, మార్చి 13న మధ్యాహ్నం 3 గంటల్లోపు ఉపసంహరణకు అవకాశం ఉ ంటుంది.

# మహిళలకు స్వేచ్ఛా సమానత్వాలు కల్పించాలి

## అప్పారెడ్డిగూడెం మాధవి


మహిళలను సన్మానం చేసిన నవ యువ యువజన సంఘం నాయకులు


అప్పారెడ్డి గూడెం మాధవి


కళ్యాణిని సన్మాణిస్తున్న కుమార స్వామీ

బుద్వేల్, మార్చి 7(ప్రభాత ఉదయం) : మహిళలకు స్వేచ్ఛ, సమానత్వాలు కల్పించాలని రాజేంద్రనగర్ డివిజన్ వార్డు కమిటీ మాజీ సభ్యురాలు అప్పారెడ్డి గూడెం మాధవి అన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణం లోని మహిళా సోదరీమణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళ విద్యాపరంగా అభివృద్ధి చెందితే వారి కుటుంబం , వారు ఉంటున్న ప్రాంతం , దేశం అభివృద్ధి చెందుతుందన్నారు

### బాబుల్ రెడ్డినగర్ లో మహిళా దినోత్సవం :

మైలార్ దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లో శుక్రవారం నవ యువ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. తల్లిగా, చెల్లిగా, అమ్మగా మహిళలు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారన్నారు. సమాజ మార్పులో వారి పాత్ర ఎంతగానో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎర్వ కుమారస్వామీ సి.సంతోష్, రమేశ్రెడ్డి, కె.జగదీశ్ తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసిన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ నాయకులు


తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసిన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ నాయకులు

# ఎమ్మెల్యే, స్పీకర్‌లను కలసిన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ నాయకులు

బుద్వేల్,మార్చి7(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ బాబు జగ్జీవన్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కి నూతనంగా అధ్యక్షునికిగా నియమితులైన ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, కోశాధికారి మంగలారం శ్రీనివాస్ తో పాటు పలువురు దళిత నాయకులు శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అక్కడి నుంచి వారు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసారు. ఏప్రిల్ లో నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాలకు సహకరించాలని కోరారు.



# నేడు కిస్మత్ పూర్, హిమాయత్ సాగర్, మణికొండ లలో విద్యుత్ సరఫరా నిలిపివేత

బండ్లగూడ/మణికొండ, మార్చి 7(ప్రభాత ఉదయం) కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు. ఈ శిక్షణ పరిధిలోని విద్యపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సరస్వతీ విద్యాపీఠం, భవాని కాలనీ, శ్రీనివాసం ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, ఆనంద నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగిర్, పోచమ్మ టెంపుల్, వికాస్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

### హిమాయత్ సాగర్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. పి అండ్ టీ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పి అండ్ టీ కాలనీ, వై జంక్షన్, ఏబీసీ బ్లాక్, కీర్తి రిచ్మండ్ విల్లాస్, హయ్యర్ ఎంక్లేవ్, పోచమ్మ టెంపుల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### మణికొండ లో...

ఇబ్రహీం బాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు అల్కాపూర్ రోడ్డు నెంబర్ ఒకటి నుండి 13 వరకు, బి ఆర్ సి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు బి ఆర్ సి, సాయి చంద్ర కాలనీ, వినాయక్ నగర్ ఫేస్ -1, అంజలి గార్డెన్, ఎల్ఐసి కాలనీ, సంతోష్ నగర్ కాలనీ, న్యూ లక్ష్మీ నగర్ కాలనీ, అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 22,25 వరకు, ఆర్ఆర్ విలేజ్ పాయింట్, తుల్జారాం విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు తుల్జారామ్ టెంపుల్బీ వెనకవైపు, అల్కాపూర్ రోడ్ నెంబర్ 23, 25, 26 నుండి 30, 16, సెక్టర్ 4, పుప్పాల్ గూడ విద్యుత్ రీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు ఉప్పల్ కూడా గ్రామం, మారుతి నగర్ ,దుర్గ నగర్ ,రాఘవేంద్ర కాలనీ ,గోల్డెన్ ఓరియన్ ,మానస అపార్ట్మెంట్, ఎల్ఐసి కాలనీ, అల్కాపూర్ రోడ్ నెంబర్ 8, మెస్కేప్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు మెస్కేప్ కన్స్ట్రక్షన్, ఓల్డ్ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13, క్వాలీ కుతీబ్ షా కాలనీ, పెంటయ్య నగర్ కాలనీ, స్కైలా అపార్ట్మెంట్, వినాయక్ నగర్ ఫేస్ -2, సెక్రటేరియట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు అల్కాపూర్ సెక్టర్ 2 ఏ, బి,సీఐ, సెక్రటేరియట్ కాలనీ, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు సాయి గౌతమి కాలనీ, మాతృశ్రీ కాలనీ, అగ్రికల్చర్, లాలమ్మ గార్డెన్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు సెక్రటేరియట్ కాలనీ, లాలమ్మ గార్డెన్, బతుకమ్మ పార్క్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సంతోష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్లు వినియోగదారులను కోరారు.


అక్రమ నీటి కనెక్షన్ తొలగిస్తున్న జలమండలి అధికారులు


అక్రమంగా నీటి కనెక్షన్ తీసుకున్న ఇల్లు

# అక్రమ నీటి కనెక్షన్ తొలగించిన జలమండలి అధికారులు

రాజేంద్రనగర్, మార్చి 7(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గోల్డెన్ హిట్స్ లో గల హైదర్ ఎంక్లేవ్ ఆఫీసర్స్ కాలనీలో అక్రమంగా మంచినీటి కనెక్షన్ తీసుకుని నీటిని వినియోగిస్తున్న కనెక్షన్ ను జలమండలి అధికారులు తొలగించారు. శు క్రవారం విశ్వసనీయ సమాచార మేరకు రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ హైదర్గూడ సెక్షన్ మేనేజర్ శ్రావ్య రెడ్డి, ఇన్స్పెక్టర్ జావిద్ లతో కలిసి అక్రమ నీటి కనెక్షన్ గల 3-7-400/%ాజ/15/దీ% ఇంటి వద్దకు వెళ్లి తనిఖీ చేశారు. జలమండలి విజిలెన్స్ విభాగం సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా సదరు ఇంటికి అక్రమంగా నీటిని కనెక్షన్ తీసుకొని వినియోగించుకుంటున్నారని నిర్ధారించారు. కనెక్షన్ తొలగించి సదరు యజమాని పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అక్రమ నీటి కనెక్షన్ తీసుకొని నీటిని వినియోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి విజిలెన్స్ విభాగం అధికారులు హెచ్చరించారు.



ఈవీఎం గోడౌన్ ను పరిశీలిస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి


రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్ సీళ్ళ ను పరిశీలిస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

# రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

బుద్వేల్,మార్చి7(ప్రభాత ఉదయం) :రాజేంద్రనగర్ లోని ఈవీఎం గౌడౌన్ ను శు క్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సందర్శించారు. మూడు నెలల కొకసారి జరిగే సాదారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి , ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వై . శ్రీధర్, కోరని బాల్ రాజ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదు.. బాధ లేదు

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి7(ప్రభాత ఉదయం) నీరు అందక ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు నెట్టెంపాడు లిఫ్ట్ కింద 104 ప్యాకేజీలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు... శుక్రవారం కేటీ దొడ్డి మండలం లికొండాపురం,గువ్వలదిన్నె,వెంకటాపురం,ఈర్ల బండ,గంగాన్ పల్లి,ఇర్కి చేడు గ్రామంలకు ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండిపోతున్న పంట పొలాలను డి ఈ రామ్ కిషోర్ తో చివరి ఆయకట్టు రైతులుతో కలిసి బాసు హనుమంతు నాయుడు పరిశీలించారు. అనంతరం చారవాణి ద్వారా ఎస్ ఈ రహీముద్దీన్ తో మాట్లాడి వెంటనే 104 ప్యాకేజ్ కింద చివరి ఆయకట్టు వరకు నీళ్లు విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నెట్టెంపాడు లిఫ్ట్ లోని 104 ప్యాకేజీ కింద సాగునీరు అందక ఇప్పటికే వందల ఎకరాలు ఎండిపోతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు..?104 కాలువ ప్యాకేజీ చివరి ఆయకట్టుకు నీళ్లు అందడం లేదన్నారు.. రైతులు వినతి పత్రం ఇచ్చిన ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు.. సాగు నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు...చివరి దశకు పంటలు చేరుకున్న నీళ్లు వదిలేందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు... రెండు రోజుల్లో కాలువలకు నీరు వదలకుంటే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు...ఇప్పటికే 450 మంది రైతులను సీఎం రేవంత్‌రెడ్డి పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయని, నిధులేమో ఢిల్లీకి పోతున్నాయని, నియామకాలు గాల్లో కలిసిపోతున్నాయని విమర్శించారు.కాగా,పరిపాలన చేతగాక.. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సీఎం రేవంత్ రెడ్డిలో అసహనం పెరిగిపోతోందని,అందుకే ఆయన నోటికొచ్చినట్లు కేసీఆర్‌ను,బీఆర్ఎసను విమర్శిస్తున్నారని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్,నూర్ పాషా,మల్దకల్ మండల పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,బీచుపల్లి,ఎస్.రాము నాయుడు,గంజిపేట రాజు,బాసు గోపాల్,కొళాయి భాస్కర్,తిరుమలేష్,కృష్ణ రెడ్డి,కిష్టప్ప, ముని మౌర్య,నక్క రవి,సామేలు,ఆంజనేయులు,శ్రీను,జగదీష్,అంజి,రాజా రెడ్డి,నరేష్,చిన్న, ప్రహ్లాద్,శ్రీనివాసులు,సుధాకర్,కృష్ణ గౌడ్, డి ఆర్ నాయుడు,నల్లగట్ల రాముడు,పార్టీ నాయకులు,కార్యకర్తలు యూత్ సభ్యులు , రైతులు తదితరులు పాల్గొన్నారు...




## మహిళలు, బాలికలపై జరుగుతున్న

# హింసను అరికట్టాలి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి7(ప్రభాత ఉదయం)సమాజంలో మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పద్మ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20వ శతాబ్దం ప్రారంభంలో క్రూరమైన దోపిడీ మరియు అమానవీయ పని పరిస్థితులకు సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా మరియు తమకు ఓటు హక్కు కావాలని డిమాండ్ తో మహిళా కార్మికులు చేసిన పోరాట ఫలితంగానే మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. కానీ నేడు పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తులు మహిళా దినోత్సవ ప్రాధాన్యాన్ని తెలియజేయకుండా సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టడంలో దారుణంగా విఫలమయ్యాయని విమర్శించారు మహిళలను శ్రమదోపిడి చేసి సమానత్వాన్ని ఇవ్వజూప నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టడంలో తాత్కాలికి ఉపశమన చర్యలు తప్ప దీర్ఘకాలిక ప్రణాళికల రూపొందించడం లేదని విమర్శించారు. అన్ని రంగాలలో మహిళలకు సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయకుండా లింగ వివక్ష తొలగించకుండా మహిళా రిజ్వేషన్లను అమలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళా దినోత్సవాన్ని జరిపే అర్హత లేదన్నారు నాటి పోరాట స్ఫూర్తితో మహిళలోకం విస్తృతమైన ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజాతంత్ర హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు సునీత, పుష్పవతి, రాధా లక్ష్మి, పద్మ సారిక, అభేదా, సరస్వతి, సునీత, సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ్మా, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ. తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లో కలుసుకున్న చిన్న నాటి మిత్రులు

1984 - 85 బ్యాచ్ 10వ తరగతి చదివిన స్నేహితులు




# మహిళలు ఇంట, బయట రాణించటం వారికే చెల్లు

## జలమండలి డైరెక్టర్ వి ఎల్ ప్రవీణ్ కుమార్






జలమండలిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో డాక్టర్ అనిత, బోర్డు డైరెక్టర్ వి ఎల్ ప్రవీణ్ కుమార్, మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఉద్యోగునులు

## జలమండలిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఖైరతాబాద్, మార్చి 7(ప్రభాత ఉదయం) జలమండలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఉస్మానియా ఆసుపత్రి వైద్యురాలు ఎం.అనిత (రిటైర్డ్ గైనకాలజిస్ట్) గౌరవ అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. బోర్డు మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అటు ఇంట్లో, ఇటు బయట రెండు చోట్లా పనిచేయడం మహిళలకే చెల్లిందన్నారు. ఇంకా జలమండలి లాంటి అత్యవసర శాఖలో పనిచేయడం సవాలుతో కూడుకున్నదని , అయినా కూడా సమర్థంగా విధులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. బోర్డులో కొత్తగా రిక్రూట్ అయిన మహిళా ఉద్యగులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం అంత ఆషామాషీగా రాలేదని.. ఎంతో మంది సామాజిక సంస్కర్తల వల్ల వచ్చిందని తెలిపారు. వారి హక్కులను సమర్థంగా వినియోగించుకుని ఎదగాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ అనిత మాట్లాడుతూ.. ఉద్యోగం చేసే మహిళలు జాబ్ తో పాటు కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అటు ఉద్యోగ జీవితాన్ని, ఇటు వ్యక్తిగత జీవితాన్ని రెండింటినీ బ్యాలెన్స్ చేసుకోవాలని సూచించారు. ఈ హడావుడిలో ఆరోగ్యంపైనా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మరో గౌరవ అతిథిగా వచ్చిన వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ.. మహిళల హక్కులకు వ్యతిరేకంగా జరిగే వాటిపైన పోరాటం చేయాలన్నారు. జలమండలి ఉమెన్స్ మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. సీజీఎంలు అబ్దుల్ ఖాదర్, నారాయణ, చంద్రజ్యోతి, జీఎంలు సుగంధిని, సరస్వతి, అసోసియేషన్ అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రటరీ బిల్కిస్ బాను, సుజాత, స్రవంతి, భవాని,, మౌనిక, మానస, ఉష, మహిళా ఉద్యోగ సంఘం ప్రతినిధులు, సభ్యులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తపై అత్యాచారం చేసిన వారిపై

# అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కొత్తకోట, మార్చి 7(ప్రభాత ఉదయం) జగిత్యాల జిల్లా రాయికల్ ఆశా కార్యకర్తపై అత్యాచారం చేసిన నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు కొత్తకోటపట్టణ కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల,సంతోషా,గీత, అర్చనా,పుష్ప,వరలక్ష్మి,తిరుపతమ్మ, కాంచన తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో సిడిసి చైర్మన్ మృతి



కొత్తకోట, మార్చి 7(ప్రభాత ఉదయం) హైదరాబాద్ లో అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సి డి సి చైర్మన్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది . బంధువుల తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తకోట పట్టణానికి చెందిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చెరకు అభివృద్ధి మండలి అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాపయ్యగారి చంద్రశేఖర్ రెడ్డి (68) అలియాస్ గొల్లబాబు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన ఓ శుభకార్యంలో పాల్గొన్న ఆయన ఎల్బీనగర్ సమీపంలోని తన కుమార్తె ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనంపై ఇద్దరు యువకులు వేగంగా ఢీకొట్టడంతో డివైడర్ కు తల తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతిని భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.గొల్ల బాబు కుమారుడు ఆస్ట్రేలియా లో ఉన్నాడని,కుమారుడు వచ్చిన తర్వాతనే అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు.చంద్రశేఖర్ రెడ్డి గత ఏడాది అక్టోబర్ లో 27న ఉమ్మడి జిల్లా చెరుకు అభివృద్ధి మండలి అధ్యక్షుడిగా ప్రమాణాస్వీకారం చేశారు. ఈ ప్రమాదంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ లో ఉస్మానియా ఆసుపత్రి దగ్గర చంద్రశేఖర్ రెడ్డి మృతదేహానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి నివాళులు అర్పించారు . పార్టీ పరంగా తీరని లోటు అని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి7(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా వ్యాప్తంగా వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో మండలాల వారీగా త్రాగునీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు,మున్సిపల్ పరిధిలో త్రాగునీటి సరఫరా మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి మొత్తం డిమాండ్, సరఫరా సమతుల్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా ప్రభావితం కాకుండా బల్క్ వాటర్ సప్లై, ఓహెచ్ఎస్ఆర్, సింగిల్ ఫేజ్ చేతిపంపులు, ప్రైవేట్ బోర్ వెల్స్, ట్యాంకర్లు వంటి అన్ని మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా నీటి కొరత ఏర్పడినట్లయితే తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరం త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. గ్రిడ్ ఇంజినీర్లు సమర్థంగా పనిచేయాలని, పీడబ్ల్యూఎస్ మోటార్లు, పైప్‌లైన్లను పూర్తిగా పరిశీలించి మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తరచుగా లీకేజీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తు చేసిన వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అందించాలని అన్నారు.ముఖ్యమైన నీటి కొరత ఉన్న ప్రదేశాల్లో గ్రామ పంచాయతీ నిధులను వినియోగించి తక్షణ చర్యలు తీసుకోవాలని,నీటి సరఫరా కోసం అవసరమైన చోట బూస్టర్‌లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.నీటి నాణ్యతను పరీక్షించి, సరిపడా క్లోరినేషన్ నిర్వహించాలని అన్నారు. ప్రైవేట్, వ్యవసాయ బోర్ వెల్స్‌ను కూడా బ్యాకప్ ప్రణాళికగా సిద్ధం చేయాలని తెలిపారు. స్వయంగా ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు,ఏఈలు పరస్పర సమన్వయంతో నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇంచార్జ్ డిపిఓ నాగేంద్రం,ఈ.ఈ గ్రిడ్ పరమేశ్వరి, ఈ.ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



## అనధికార లే ఔట్ల

# క్రమబద్ధికరణను సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 7(ప్రభాత ఉదయం)అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణ ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ, అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు సంబంధిత అధికారులతో కలిసి లేఅవుట్ ల క్రమబద్ధీకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కొరకు జిల్లాలో మొత్తం 46,739 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది, ఇందులో 14,241 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో %ూ%1 అధికారులు పరిశీలించి సక్రమంగా ఉన్నందున డబ్బులు కట్టెందుకు కోరడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు 254 మంది మాత్రమే డబ్బులు కట్టగా మిగతావారు కట్టాల్సి ఉందని తెలిపారు. మార్చి 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే వీరికి చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉన్నందున, వెంటనే సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అందరితో డబ్బులు కట్టించే విధంగా చూడాలన్నారు. వివాదాలు లేని భూములను %ూ%1 అధికారి ఒక్కరు మాత్రమే పరిశీలించడం జరుగుతుందని, ప్రభుత్వ భూములు, బఫర్ జోన్లలో ఉన్న భూములను %ూ1, ూ2, ూ%3 అధికారులైన రెవెన్యూ, పంచాయతీ సెక్రెటరీ, ఏఈ లు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. వివాదాలు లేని ప్లాట్లకు పరిశీలన అనంతరం వారం రోజులలో రిజిస్ట్రేషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందే విధంగా మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. క్రమబద్ధీకరణ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదిక చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608